TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 34 | శుక్రవారం 26-09-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ఇజ్రాయెల్ నరమేధంపై మౌనం వీడండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 :** పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూ, ఇప్పటివరకు వేలాదిమంది పౌరులను, పిల్లలను చంపివేసినా మోదీ ప్రభుత్వం మౌనంగా ఉండటం సరికాదని కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఇజ్రాయెల్ చర్యను నరమేధంగా (జెనోసైడ్) దుయ్యబట్టిన ఆమె.. కనీస నైతికత, మానవత లేనివారే మోదీలా పూర్తి మౌనం వహిస్తారని ఆమె ఆక్షేపించారు. ఓ జాతీయ ఆంగ్ల పత్రికకు 'పాలస్తీనాపై భారత్ మౌనం, ఎడబాటు' అనే శీర్షికతో సోనియా సంపాదకీయం రాశారు. పాలస్తీనాకు మద్దతుగా భారత్ మరోసారి తన చారిత్రక నాయకత్వ పాత్రను పోషించాలని, పాలక దౌత్యనీతిని పక్కనబెట్టి దేశ ప్రజలు పాలస్తీనా కోసం మాట్లాడాలని ఆ వ్యాసంలో కోరారు. కాగా, పాలస్తీనా సమస్యపై పత్రికలకు సోనియా వ్యాసం రాయడం ఇది మూడోవది. కాగా, కాంగ్రెస్ వ్యవహారాలకు కొంతకాలంగా దూరంగా ఉంటున్న ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ ఓ ఆంగ్ల పత్రికకు సోనియా రాసిన వ్యాసాన్ని సమర్థించారు. గాజాపై జరుపుతున్న మారణహోమం అన్ని హద్దులు దాటేసిందనీ, నిర్దయ దాడులను వెంటనే కట్టిపెట్టాలనీ ఇజ్రాయెల్‌కు తెలపాలని ఆయన వ్యాఖ్యానించారు.

## దేశవ్యాప్త సర్ పై పార్టీలతో ఈసీ భేటీ

### రాష్ట్రాల సీఈవోలకు నిర్దేశం.. బిహార్ వివాదంతో కమిషన్ నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** బిహార్ తరహాలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో త్వరలోనే ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్ణయించింది. బిహార్లో రాజకీయ పార్టీలను సంప్రదించకుండా.. ఈ ప్రక్రియను చేపట్టి విపక్షాల ఆగ్రహానికి గురైన ఈసీ.. ఇప్పుడు దేశవ్యాప్త ప్రక్రియ మొదలుపెట్టే ముందే పార్టీలతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది. రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారు(సీఈవో)లు వాటితో సమావేశాలు జరపాలని నిర్దేశించింది. వాస్తవానికి దేశమంతటా ఎన్నికల జాబితాలను సవరించాలని జూన్ 24నే ఆదేశాలు జారీచేసింది. పార్టీలను సంప్రదించకుండా మర్నాటి నుంచే రిజిస్టరైన ఓటర్లంతా కొత్త ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆదేశించి.. ఆ ఫారాల పంపిణీ ప్రారంభించింది. బిహార్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో హడావుడిగా అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. సెప్టెంబరు 30న ఈ రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ప్రచురించి ఈ ప్రక్రియను ముగించాలని నిర్ణయించింది. ఈ లోపల కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ ఆ రాష్ట్రంలో ఓటరు అధికార యాత్ర' నిర్వహించారు.

## మద్యం కుంభకోణం కేసులో మాజీ సీఎం కుమారుడు అరెస్ట్



**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
చత్తీస్‌గఢ్: మద్యం కుంభకోణం కేసులో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూపేశ్ బగేల్ తనయుడు చైతన్య బగేల్‌ను అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేశాయి. ఇదే కేసులో జూలై 18న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను అదుపులోకి తీసుకున్నది. దీంతో అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. తాజాగా కోర్టు నుంచి ప్రొడక్షన్ వారెంట్ పొందిన ఏసీబీ తమ కస్టడీలోకి తీసుకున్నది. ఆయనతోపాటు మరొక నిందితుడి దీపెన్ చావ్డాను అక్టోబర్ 6 వరకు కోర్టు ఏసీబీ కస్టడీకి అప్పగించింది. గత జనవరిలో నమోదు చేసిన ఈ కేసులో అవినీతి, క్రిమినల్ కోణాలపై ఏసీబీ/ఈఓడబ్ల్యూ దర్యాప్తు కొనసాగిస్తున్నది. ఈ మొత్తం వ్యవహారం రూ. 2,500 కోట్లకు పైగా విలువైనదని ఆరోపణలు ఉన్నాయి. చైతన్య బగేల్ రూ.1000 కోట్ల విలువైన మద్యం సిండికేట్‌ను నడిపట్లు గుర్తించిమాని ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ సిండికేట్‌ను నిర్వహించడానికి దాని సభ్యులకు అప్పటి ఐఏఎస్ అధికారి అనిల్, వ్యాపారవేత్త అన్వర్ ధేబర్ సహకరించించినట్లు ఆరోపించింది. 2019-2022 మధ్య భూపేష్ బగేల్ అధికారంలో ఉన్నప్పుడు ఈ కుంభకోణం జరిగిందని దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి.

# సర్కార్ చేతికి మెట్రో..



**ఇక మొదటి దశ నిర్వహణ ప్రభుత్వానిదే..**

**13 వేల కోట్ల రుణం చెల్లింపునకు అంగీకారం.. కంపెనీ వాటా కింద ఎల్ అండ్ టీకి 2 వేల కోట్లు**

**కంపెనీ ప్రతినిధులతో చర్చలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కుదిరిన ఒప్పందం**

**రెండో దశ మెట్రోకు మార్గం సుగమం.. హైదరాబాద్ నగర చరిత్రలో మరో అధ్యాయం**

**రెండో దశలోనూ భాగస్వామి కావాలన్న సీఎం.. రవాణా వ్యాపారం వదులుకున్నామన్న సీఎండీ**

**కావాలంటే మొదటి దశ ఇచ్చేస్తామని ఆఫర్.. స్వీకరించేందుకు సరేనన్న రాష్ట్ర ప్రభుత్వం**

**మెట్రో చేతిలో 260 ఎకరాలు.. ప్రభుత్వమే అమ్ముకోవచ్చు.. అప్పు భారం కాదని అధికార్ల అంచనా**

**హైదరాబాద్, సెప్టెంబరు 25:** హైదరాబాద్ నగర భవిష్యత్తుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. మెట్రో రైలు సేవలను నగరమంతా విస్తరించేందుకు అవసరమైన రెండో దశ, మూడో దశ మెట్రోల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. రెండు, మూడు దశల్లో ఏ రకంగానూ భాగస్వామ్యం పంచుకోవడానికి సిద్ధంగా లేని ఎల్ అండ్ టీ సంస్థను సాగనంపి, తొలిదశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో దేశంలోనే తొలి ప్రైవేటు మెట్రో.. ప్రభుత్వపరం అవుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎల్ అండ్ టీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. మెట్రో మొదటి దశ కింద ఉన్న రూ.13 వేల కోట్ల అప్పులను ప్రభుత్వం తీసుకోవడానికి అంగీకరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ స్పెషల్ పర్సస్ వెహికిల్‌లో ఎల్ అండ్ టీ భాగమైన రూ.5,900 కోట్ల మొత్తంలో రూ.2000 కోట్లు వన్ టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించేందుకు సమ్మతి తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే మెట్రో తొలిదశ నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తుంది. రెండోదశ పనులకు మార్గం సుగమం అవుతుంది. ఒకప్పుడు దేశవ్యాప్తంగా మెట్రో రైలు నెట్‌వర్క్ పొడవులో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ నేడు తొమ్మిదో స్థానానికి దిగజారింది. నగర విస్తరణ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రెండోదశ కింద 2ఏ, 2బి పేరుతో 8 మార్గాలతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. మొత్తం 163 కిలోమీటర్ల అదనపు మెట్రో నెట్‌వర్క్ ఏర్పాటుపై కేంద్రంతో పలు దఫాలుగా చర్చలు జరిపింది. ఈ ప్రతిపాదనలపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. రెండో దశ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుండగా, మొదటి దశను ఎల్ అండ్ టీ నిర్మించి నిర్వహిస్తోంది. రెండు దశల ప్రాజెక్టుల సమన్వయం కోసం ఎల్ అండ్ టీతో రాష్ట్ర ప్రభుత్వానికి కలిసి పని చేయడం మీద పక్కా విధివిధానాలతో ఒక ఒప్పందం(డెఫినిటివ్ అగ్రిమెంట్) ఉండాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండో దశ పనుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఏర్పాటుచేసే జాయింట్ వెంచర్‌లో భాగస్వామి కావాలని కూడా ఎల్ అండ్ టీని కేంద్రం ఆహ్వానించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండోదశ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండలేమని ఎల్ అండ్ టీ స్పష్టం చేసింది. డెఫినిటివ్ అగ్రిమెంట్‌పై సంతకం చేయలేమని తేల్చిచెప్పింది. ఎల్‌టీ-ఎంఆర్‌హెచ్-ఎల్‌లో ఉన్న తమ వాటాను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కొనుక్కుంటానంటే విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణపై గత ఏడాది నవంబరు నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్‌తో గురువారం భేటీ అయ్యారు. రెండో దశలో కూడా ఎల్ అండ్ టీ భాగస్వామిగా కొనసాగితే బాగుంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ఈ తరహా వ్యాపారాల నుంచి ఎల్ అండ్ టీ తప్పుకుందని, అందువల్ల రెండో దశ మెట్రో పనుల్లో భాగస్వామిగా ఉండలేమని సుబ్రహ్మణ్యన్ స్పష్టం చేశారు. అయితే, రెండో దశను తాము నిర్మించుకుంటామని, రెండు దశల మధ్య సమన్వయం కోసం డెఫినిటివ్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ ఒప్పందంలో ఆదాయం, ఖర్చులను పంచుకోవాలనే అంశాలు ఉన్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వ సూచనలు కూడా ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదాయం పెరగకపోవడం, నిర్వహణభారం పెరగడంపై ఇప్పటికే ఆందోళనతో ఉన్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశతో కలిసి నడిచే ఒప్పందంపై సంతకం చేయడానికి తాము సిద్ధంగా లేమని ఎల్ అండ్ టీ సీఎండీ తేల్చిచెప్పారు. ఇదే తరుణంలో తొలిదశలో తమకున్న 90 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని మరోసారి గుర్తు చేశారు. దీంతో తొలి దశ ప్రాజెక్టును పూర్తిగా స్వాధీనం చేసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత తెలిపింది. ఈ సందర్భంగా తొలిదశ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించారు. రూ.13 వేల కోట్ల అప్పు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, తమ వాటా కింద రూ.5,900 కోట్లు చెల్లించాలని సుబ్రహ్మణ్యన్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో 2022 జూలై 22న కుదిరిన ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.3000 కోట్లు చెల్లించాలని, అందులో ఇంకా రూ.2,100 కోట్లు ఎల్ అండ్ టీకి చెల్లించలేదని గుర్తు చేశారు.

# తెలంగాణకు డబుల్ అలర్ట్

## పొంచి ఉన్న అతి భారీవర్షాలు



**తొవ్వ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడిరచింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడిరచింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

**విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి**

**అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**



తొవ్వ ,డెస్క్ ,సెప్టెంబర్ 25: రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యం లో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాల ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలర్ట్‌గా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు. అవసరమైన పక్షంలో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించి, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందుగానే ట్రాఫిక్‌ను నిలిపివేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ, విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రావద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ప్రతి ఆయుధం మీద మేకిన్ ఇండియా

**చిప్‌ల నుంచి షిప్‌ల దాకా ఇక్కడే తయారీ**

**జీఎస్టీతో అన్ని ధరలు తగ్గాయి: మోదీ**

**గ్రేటర్ నోయిడా, సెప్టెంబరు 25:**
చిప్‌ల నుంచి షిప్‌ల వరకు దేశంలోనే అన్నీ తయారయ్యే విధంగా ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశ రక్షణ వ్య వస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేటట్లు చూస్తామని ప్రకటించారు. గురువారం ఆయన ఢిల్లీ శివారులోని గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, భారత సైనిక వ్యవస్థ కూడా దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని, ఇతర దేశాల మీద ఆధారపడకూడదనే అభిప్రాయంతో ఉందని తెలిపారు. రష్యా భాగస్వామ్యంతో ఉత్తరప్రదేశ్‌లో ఏకే-203 రైఫిళ్లను తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటి ఉత్పత్తి త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. యూపీలో కేవలం రక్షణ ఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో వ్యాపారులు చేసే చిన్నచిన్న తప్పులకు కూడా భారీ శిక్షలు పడే విధంగా చట్టాలు ఉ న్నాయని, వాటిని సవరిస్తామని ప్రకటించారు. దేశంలో తయారయ్యే మొబైల్ ఫోన్లలో 55% ఉత్తరప్రదేశ్‌లోనే తయారవుతున్నాయని మోదీ వెల్లడించారు. ఇప్పుడు ప్రపంచంలో మొబైల్ ఫోన్ల తయారీలో భారత్ రెండో స్థానంలో ఉందని



చెప్పారు. జీఎస్టీ సంస్కరణలతో టూత్‌పేస్ట మొదలు ట్రాక్టర్ల దాకా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని ఆయన చెప్పారు.

# ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారు: కేటీఆర్

**పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు**

**అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్**



**తొవ్వ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జులను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ప్రస్తుతం పల్లెల్లో నెలకొన్న పరిస్థితిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# హెచ్-1బీ వీసా లాటరీకి స్వస్తి

## నిబంధనలు మరింత కఠినతరం




**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బీ వీసా విధానంలో మరోసారి సంచలన మార్పులు తీసుకువచ్చింది. ఇటీలే వీసా ఫీజును ఏకంగా 1 లక్ష డాలర్లకు (దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా.. ఇప్పుడు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో లాటరీ విధానానికి స్వస్తి చెప్పాలని నిర్ణయించింది. దానికి బదులుగా అత్యధిక నైపుణ్యం, అధిక వేతనం పొందే విదేశీ ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వాలని హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డీహెచ్‌ఎస్) ప్రతిపాదించింది. ప్రస్తుతం కొనసాగుతున్న లాటరీ పద్ధతిలో అదృష్టం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. కానీ ఇకపై ఆ స్థానంలో వేతనం, నైపుణ్యం ఆధారంగా వీసాలు జారీ చేయాలని డీహెచ్‌ఎస్ ఆలోచిస్తోంది. ఈ కొత్త విధానంలో దరఖాస్తుదారులను వారి నైపుణ్య స్థాయి, వేతనాన్ని బట్టి 'వేజ్ లెవెల్ 1' నుంచి 'వేజ్ లెవెల్ 4' వరకు నాలుగు విభాగాలుగా వర్గీకరించాలని ప్రతిపాదించారు. దీని ద్వారా అత్యధిక నైపుణ్యం, వేతనం ఉన్న అభ్యర్థులకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుంది. ఉదాహరణకు 'వేజ్ లెవెల్ 4'లో ఉన్న అభ్యర్థి పేరు నాలుగు విభాగాలలోనూ ఉంటుంది. దీనివల్ల అతనికి వీసా పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. హెచ్-1బీ వీసా ఫీజు విపరీతంగా పెరగడంతో అమెరికాలోని టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాయి. హెచ్-1బీతో పోలిస్తే చాలా తక్కువ ఖర్చుతో లభించే ఎల్-1 (అంతర్-కంపెనీ బదిలీ), ఓ-1 (అసాధారణ నైపుణ్యాలు) వీసాలకు ఇకపై డిమాండ్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఓ-1 వీసా కేటగిరీని పరిశీలిస్తే.. దీని ఫీజు సంవత్సరానికి సుమారు 12,000 డాలర్లు (దాదాపు రూ. 10.64 లక్షలు) మాత్రమే. ఇది కొత్త హెచ్-1బీ వీసా ఫీజులో కేవలం ఎనిమిదో వంతు. అంతేకాకుండా ఈ వీసాకు లాటరీ పద్ధతి ఉండదు. అభ్యర్థుల అసాధారణ నైపుణ్యాల ఆధారంగా మాత్రమే వీటిని జారీ చేస్తారు. దీనివల్ల కంపెనీలకు డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, తాము నిపుణులమని రుజువు చేసుకోగలిగిన వారికి మాత్రమే దరఖాస్తులు దాఖలు చేస్తాయి. హెచ్-1బీ వీసా మాదిరిగా కాకుండా ఓ-1 వీసా గడువును ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పొడిగించుకునే అవకాశం ఉంటుంది.

# భారత్ మావైపే: జెలెన్‌స్కీ



**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
ఐక్యరాజ్యసమితి వేదికగా భారత్ గురించి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ నిధులు సమకూరుస్తోందని చాలా కాలంగా ఆరోపిస్తూ వస్తుండగా.. తాజాగా దానిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. భారత్‌ను సమర్థిస్తూ.. ఇండియా తమవైపే ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా భారత్ తమకు ముఖ్యమైన భాగస్వామి అని, ఐరోపా దేశాలు భారత్‌తో సంబంధాలను మరింత పెంచుకోవాలని ఆయన సూచించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఐక్యరాజ్యసమితి 80వ సమావేశంలో మాట్లాడుతూ.. చైనా-ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ సహకరిస్తోందని అన్నారు. ముఖ్యంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఆ దేశానికి నిధులు చేకూరుస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా NA దేశాలు కూడా రష్యా శక్తిని ఏమాత్రం తగ్గించలేదని ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి ఆలోచించమంటూనే.. భారత్ తమకు వ్యతిరేకంగా యుద్ధానికి నిధులు ఇస్తోందని తెలిపారు. అంతటితో ఆగకుండా NA మిత్రదేశాలు ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నారని చెప్పారు. రష్యా శాంతి చర్చలకు రాకపోతే.. మాస్కోతో వ్యాపారం చేస్తున్న దేశాలపై కొత్త పన్నులు విధిస్తామని ట్రంప్ మరోసారి హెచ్చరించారు. కానీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండిస్తూ.. ఇండియా మా వైపే ఉందని తెలిపారు. ఇంధన రంగంలో కొన్నికొన్ని సమస్యలు ఉన్నప్పటికీ.. వాటిని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఐరోపా ఇండియాతో బలమైన సంబంధాలు పెట్టుకోవాలని సూచించారు. మనం భారత్ నుంచి వైదొలగకూడదని అన్నారు. ముఖ్యంగా ఇండియాను ఒంటరి చేయడం సరికాదని స్పష్టం చేశారు.

# ఆ ఎన్‌కౌంటర్ పక్కా బూటకం..

## మావోయిస్టు పార్టీ వార్నింగ్ లేఖ

**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
చత్తీస్‌గఢ్: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని దండకారణ్యాలు నెత్తురోడుతున్నాయి. ఏడాది కాలంగా 'ఆపరేషన్ కగార్'లో భాగంగా ఎన్‌కౌంటర్ల మోత మోగుతూనే ఉంది. తాజాగా సెప్టెంబర్ 20న ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు కట్టా రామచంద్రా రెడ్డితో పాటు కదారి సత్యానారాయణ రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆ ఎన్‌కౌంటర్‌పై దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పోలీసులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఓ సంచలన లేఖను విడుదల చేసింది. కట్టా రామచంద్రా రెడ్డి, కదారి సత్యనారాయణ రెడ్డి మరణించినట్లు పోలీసులు ప్రకటించిన విషయం ఓ కట్టుకథగా అభివర్ణించారు. ఆ ఇద్దరు నాయకులను ముందుగానే అరెస్టు చేసి విచారించాక ప్రణాళికాబద్ధంగా హత్య చేశారని సంచలన ఆరోపణలు చేశారు. అనంతరం ఆ హత్యలను బాహ్య ప్రపంచంలో ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారని ఆరోపించారు. ఆ బూటకపు ఎన్‌కౌంటర్‌పై వెంటనే స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో జరుగుతోన్న వరుస లొంగుబాట్లు, పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారు చేస్తున్న ద్రోహం కారణంగా తమ నెట్‌వర్క్ కాస్త బలహీన పడిరదని.. అయినా కానీ పుంజుకుంటామని లేఖలో ప్రస్తావించారు. తమ స్థావరాలు, కదలికల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులు, భద్రతా బలగాలకు లీక్ అవుతోందని తెలిపారు. కామ్రేడ్ రాజు దాదా సెప్టెంబర్ 9న రాసిన తన చివరి లేఖలో కొరియర్ వ్యవస్థ బలహీనతలు, పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారు చేస్తున్న నష్టంపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ క్యాడర్ల మరణాలు, అరెస్టుల వెనుక ఉందని వారేనని లేఖలో స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత అత్యంత జాగ్రత్తగా ఉండాలని తమ సహచరులకు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ దిశానిర్దేశం చేసింది.



# హర్యానాలో ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

**ప్రాంతీయ పార్టీలకే తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందన్న కవిత**

**రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందన్న కవిత**

**రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇవ్వాలని వేదిక పైనుంచి చౌతాలకు సూచన**

**తొవ్వ ,డెస్క్ ,సెప్టెంబర్ 25::**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్యానాలో అక్కడి ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానాలోని రోష్తక్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డీ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ 112వ జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాంతీయ పార్టీలకే తమ తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇన్నేళ్లుగా పరిపాలన చేస్తున్నప్పటికీ హర్యానా ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఈ దేశంలో,



హర్యానాలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని ఆమె మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందనే విశ్వాసం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. హర్యానా ప్రభుత్వం రైతులకు ఇచ్చే విద్యుత్ ద్వారా వారిపై తీవ్ర భారం మోపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అదే తెలంగాణలో కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఐఎన్ఎల్‌డీ అధినేత అభయ్ సింగ్ చౌతాలా రైతులకు హామీ ఇవ్వాలని కవిత వేదిక పైనుంచి సూచించారు.

## సోషల్ మీడియాపై నియంత్రణ ఉండాలి



**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
సోషల్ మీడియా కంటెంట్‌ను నియంత్రించే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో జరుగుతున్న న్యాయపోరాటంలో ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్ కార్ప్' (ట్విట్టర్) సంస్థకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర ప్రభుత్వ అధికారాలను సవాలు చేస్తూ ఎక్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు బుధవారం కొట్టివేసింది. సోషల్ మీడియాపై నియంత్రణ కచ్చితంగా అవసరమని ఈ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'సహ్యోగ్ పోర్టల్' ద్వారా అడ్డూఅదుపూ లేని సెన్సార్‌షిప్ జరుగుతోందన్న ఎక్స్ వాదనలను జస్టిస్ ఎం. నాగప్రసన్న నేతృత్వంలోని ధర్మాసనం తోసిపుచ్చింది. "భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగులో నియంత్రణ లేని రాతలు, ప్రసంగాలు అరాచకానికి దారితీస్తాయి" అని కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో కంటెంట్‌ను నియంత్రించడం అత్యవసరమని, ముఖ్యంగా మహిళలకు సంబంధించిన నేరాల విషయంలో ఇది మరింత తప్పనిసరి అని పేర్కొంది. లేకపోతే, రాజ్యాంగం కల్పించిన గౌరవంగా జీవించే హక్కుకు భంగం వాటిల్లుతుందని తెలిపింది.

## వినూత్నంగా బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగం



**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
న్యూఢిల్లీ: మొదటిసారి రైలుపై నుండి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించే సామర్థ్యాన్ని పరీక్షించింది. భారతదేశం గురువారం రైలు ఆధారిత మొబైల్ లాంచర్ సిస్టమ్ నుండి ఇంటర్మీడియట్ రేంజ్ అగ్ని ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. భవిష్యత్ తరం క్షిపణి 2,000కి.మీ వరకు లక్ష్యాలను ఛేధించేలా రూపొందించబడిరదని అన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుండి నిర్వహించిన మొట్టమొదటి క్షిపణి ప్రయోగం. రైల్ నెట్‌వర్క్ సాయంతో ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండా దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి, తక్కువ రియాక్షన్ టైమ్‌లో శత్రువుపై ప్రయోగించవచ్చు అని అన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసిన డిఆర్‌డిఒ మరియు ఎస్ఎఫ్‌సి మరియు ఆర్మీలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ



**తొవ్వ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా చూపిన చొరవను, కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరించినందుకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ స్పందిస్తూ.. సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా%చి% శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని, కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు ప్రయోజనాలు రానున్న కాలంలో ప్రజలందరికీ తెలుస్తాయని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. కాగా, బతుకమ్మ కుంట వేడకలకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

# ఢిల్లీలో బాబా అరాచకం..

## ఆశ్రమంలోని 17 మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు

**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
న్యూఢిల్లీ: ఢిల్లీలో ఆశ్రమాన్ని నిర్వహిస్తోన్న ఓ బాబాపై లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఏకంగా 17 మంది విద్యార్థినులు ఆయనపై ఫిర్యాదులు చేయడం సంచలనంగా మారింది.ఢిల్లీలోని వసంత్ కుంజ్ ప్రాంతంలో శ్రీ శారద ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ స్వామి చైతన్యానంద సరస్వతి అలియాస్ స్వామి పార్థసారథి తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు విద్యార్థినులు ఆరోపించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన యువతులు స్కాలర్‌షిప్‌లతో ఈ విద్యా సంస్థలో పోస్ట్-గ్రాడ్యుయేషన్ డిప్లొమా కోర్సులను అభ్యసిస్తోన్న 32 మందిలో 17 మంది వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. అసభ్యపదజాలంతో తమ దూషించి, మేసేజ్‌లు పంపడమే కాకుండా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్వామి చైతన్యానంద చెప్పినట్టు వినాలని మహిళా టీచర్లు, సిబ్బంది కూడా తమపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. ఆశ్రమంలోని వార్డెన్లు తమను నిందితుడికి పరిచయం చేసినట్టు బాధితులు వెల్లడిరచారు. విద్యార్థినులు ఫిర్యాదు ఆధారంగా లైంగిక వేధింపులు, ఇతర అభియోగాల కింద కేసు నమోదుచేసినట్టు వాయువ్య ఢల్లీ డిప్యూటీ పోలీస్ కమిషనర్ అమిత్ గోయల్ తెలిపారు. నిందితుడు ఉండే ప్రాంతం, వేధింపులు జరిగినట్టు బాధితులు పేర్కొన్న ప్రదేశాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే, సీసీటీవీ కెమెరా ఫుటేజ్‌లను విశ్లేషించారు. ప్రస్తుతం స్వామి చైతన్యానంద పరారీలో ఉన్నారని, అతడి చివరి లొకేషన్ ఆగ్రా సమీపంలో ఉన్నట్టు గుర్తించినట్టు సమాచారం. అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నరు. శ్రీశారద మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ బేస్‌మెంట్‌లోని కారుకు నకిలీ నంబర్ ప్లేట్ ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. ఒడిశాకు చెందిన ఈ స్వామీజీ... 12 ఏళ్లుగా ఢల్లీ ఆశ్రమంలో ఉంటున్నాడు. అయితే, ఆయనపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. 2009లో ఓ కేసు నమోదుకాగా.. 2016లో వసంత్ కుంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ కూడా ఫిర్యాదు చేయడం గమనార్హం. తాజా ఆరోపణలతో శ్రీ శృంగేరీలోని దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం ట్రస్ట్ బోర్డ్ ఆయనను డైరెక్టర్ పదవి నుంచి తప్పించింది. చైతన్యానందతో సంబంధాలను తెంచుకున్నట్టు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మఠం ఆధ్వర్యంలోనే విద్యా సంస్థ నడుస్తోంది. ఢల్లీ కేంద్రంలో రెండు బ్యాచ్‌లతో పీజీ డిప్లొమా కోర్సులను నిర్వహిస్తుండగా.. ఒక్కో బ్యాచ్‌లో 35 మంది విద్యార్థులు ఉన్నారు.

## నీట్‌లో 99.99 పర్సంటైల్ సాధించిన

# 19 ఏళ్ల యువకుడు ఆత్మహత్య

**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 25:**
నా కొడుకును ఇంజినీర్‌ను చేస్తాను.. నా కూతుర్ని డాక్టర్‌ను చేస్తాను అంటూ.. చాలా మంది తల్లిదండ్రులు.. ఇతరుల వద్ద గొప్పలు చెప్పుకుంటారు. అసలు చదివే వాళ్లకు ఏం ఇష్టం, వారు జీవితంలో ఏం చేయాలనుకుంటున్నారు, ఏం కావాలనుకుంటున్నారో కనీసం అడగకుండా.. తమ ఇష్టానికి నిర్ణయాలు తీసుకుని.. ఈ కోర్సు చదువు, ఆ కాలేజీలో అడ్మిషన్ తీసుకో, ఈ ట్రైనింగ్ తీసుకో అంటూ వారి పిల్లలపై తీవ్ర ఒత్తిడి పెడుతూ ఉంటారు. సమాజంలో తమ పిల్లలు ఓ డాక్టర్, ఓ ఇంజినీర్, ఓ లాయర్ అయితేనే తమకు విలువ ఉంటుందనే పిచ్చి నమ్మకంతో.. చాలా మంది తల్లిదండ్రులు.. తమ పిల్లలకు ఇష్టం లేని చదువులు చదివిస్తూ ఉంటారు. అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇష్టం లేని చదువులు చదవలేక.. తీవ్ర మానసిక ఒత్తిడితో చాలా మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. తాజాగా అలాంటిదే ఓ సంఘటన మహారాష్ట్రలో చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా సిందేవాహి తాలుకా నవర్‌గావ్ గ్రామానికి చెందిన అనురాగ్ అనిల్ బోరకర్ అనే 19 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం ఇప్పుడు ఆ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వెలువడిన నీట్ యూజీ 2025 ఫలితాల్లో 99.99 శాతం పర్సంటైల్ సాధించిన అనురాగ్.. ఓబీసీ కేటగిరీలో ఆల్ ఇండియా 1475వ ర్యాంక్ దక్కించుకుని అందరి దృష్టినీ ఆకర్షించాడు. అయితే నీట్‌లో మంచి ర్యాంకు




రావడంతో.. ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని ఓ మంచి కాలేజీలో ఎంబీబీఎస్ కోర్సు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. అక్కడికి వెళ్లేందుకు రెడీ కాగా.. అంతలోనే తన ఇంట్లోనే ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అనురాగ్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న నవర్‌గావ్ పోలీసులు.. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలం నుంచి ఒక సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అందులో ఉన్న విషయాన్ని మాత్రం బయటికి చెప్పలేదు. అయితే విశ్వసనీయ వర్గాలు వెల్లడిరచిన సమాచారం ప్రకారం.. తనకు డాక్టర్ కావాలని లేదని ఆ సూసైడ్ నోట్‌లో అనురాగ్ రాసిపెట్టినట్లు తెలుస్తోంది.

# స్థానిక ఎన్నికపై కాంగ్రెస్ కన్ఫ్యూజన్‌లో ఉంది

### 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉంది

### రఘునందన్ రావు సెటైర్లు

**తొవ్వ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
సిద్ధిపేట : స్థానిక సంస్థల ఎన్నికపై కాంగ్రెస్ ప్రభుత్వం దోబూచులాడుతోందని బీజేపీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు విమర్శించారు. 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడుతామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో కొందరు ఆగడం లేదని మండిపడ్డారు ఎంపీ రఘునందన్ రావు. బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(గురువారం) సిద్ధిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురిశాయని.. ఒక దశలో వానలు ఆగాలని అన్నదాతలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు. నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడిరచారు. దసరా సెలవులను



ఉపాధ్యాయులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయాలని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పెద్ద పండగ బతుకమ్మ, టీచర్లలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేసే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆలోచనను మరోసారి పునరాలోచన చేయాలని రఘునందన్ రావు సూచించారు.

# ‘యూరియా, డయేరియా, కలరా.. ఏది ఏమైనా పరవాలేదు రా.. మనల్ని ఆపేది ఎవడురా..

### - పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత యాంకర్ శ్యామల తీవ్ర విమర్శలు

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ అధికార ప్రతినిధి, ప్రముఖ యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొన్ని తీవ్రమైన పదాలను వాడుతూ ఆయనపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఓ అంశాన్ని ప్రస్తావిస్తూ ఆమె సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. “యూరియా, డయేరియా, కలరా.. ఏది ఏమైనా పరవాలేదు రా.. మనల్ని ఆపేది ఎవడురా.. వెయ్యి రూపాయలు పెట్టి టికెట్టును కొనరా!” అని ఆమె ట్వీట్ చేశారు. ఈ వ్యాఖ్యలకు కొనసాగింపుగా “అంతే కదండి గారు??” అని పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు.



దీంతో పాటు ‘ఫెయిల్డ్ కూటమి’ అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జోడిరచారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకుని ఆమె ఈ విమర్శలు చేసినట్లు స్పష్టమవుతోంది.

# 600 అడుగుల రాముడి విగ్రహం!

- ఒంటిమిట్టను జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన
- టీటీడీకి నిపుణుల కమిటీ బృహత్ ప్రణాళిక సమర్పణ
- చెరువు మధ్యలో విగ్రహం ఏర్పాటు
- విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ నిపుణులతో నివేదిక రూపకల్పన

**తొవ్వ ఏపీ, సెప్టెంబర్ 25:**



ఒంటిమిట్ట కోదండరామస్వామి క్షేత్రం రూపురేఖలను సమూలంగా మార్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ ప్రాంతాన్ని జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా, ఆలయ సమీపంలోని చెరువు మధ్యలో ఏకంగా 600 అడుగుల ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఓ కీలక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ బృహత్ ప్రణాళికను టీటీడీ నియమించిన నిపుణుల కమిటీ రూపొందించింది. విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణులు ఈ నివేదికను ఇటీవల టీటీడీ ఉన్నతాధికారులకు అందజేశారు. రాబోయే 30 సంవత్సరాల్లో ఒంటిమిట్టకు పెరగనున్న భక్తుల రద్దీని అంచనా వేసి, అందుకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో ఈ ప్రణాళికను తీర్చిదిద్దారు.ఒంటిమిట్ట రామాలయానికి సమీపంలో ఉన్న చెరువు వ్యూహాత్మకంగా కడప-రేణిగుంట జాతీయ రహదారికి, చెన్నై-ముంబై రైలు మార్గానికి మధ్యలో ఉంది. ఈ చెరువు మధ్యలో భారీ రాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దడం ద్వారా పర్యాటకులను, భక్తులను విశేషంగా ఆకర్షించవచ్చని నిపుణులు తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ అమలైతే ఒంటిమిట్ట క్షేత్రం దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడం ఖాయమని భావిస్తున్నారు.

# అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ


- జగన్ హయాంలో సినీ ప్రముఖులకు తీవ్ర అవమానం జరిగిందన్న బాలకృష్ణ
- ఆనాడు ఎవరూ గట్టిగా ప్రశ్నించలేకపోయారని వ్యాఖ్య
- జగన్‌తో భేటీకి నాకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదని వెల్లడి



తొవ్వ ఏపీ ,సెప్టెంబర్ 24:
హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం లో సినీ పరిశ్రమకు అవమానం జరిగిందని అన్నారు. అసెంబ్లీలో ప్రసంగిస్తూ, జగన్ ప్రభుత్వ హయాంలో సినీ పరిశ్రమ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాలకృష్ణ మాట్లాడారు. ఆనాడు సినీ ప్రముఖులకు తీవ్ర అవమానం జరిగిందని, కానీ ఎవరూ గట్టిగా నిలదీయలేకపోయారని అన్నారు. అప్పట్లో సినీ సమస్యలపై చర్చించేందుకు జగన్‌తో జరిగిన సమావేశానికి తనకు కూడా ఆహ్వానం అందిందని, అయితే తాను ఆ సమావేశానికి హాజరు కాలేదని బాలకృష్ణ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, బీజేపీ సభ్యుడు కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను బాలకృష్ణ తోసిపుచ్చారు. చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ సమావేశానికి అంగీకరించారని కామినేని అనగా, అది సరికాదని బాలకృష్ణ అన్నారు. వాస్తవానికి ఎవరూ జగన్‌ను గట్టిగా అడగలేదని ఆయన కుండబద్దలు కొట్టారు. గట్టిగా అడిగితే జగన్ దిగొచ్చాడని అనడం అబద్ధం అని స్పష్టం చేశారు. ఆయనను (చిరంజీవిని) అవమానించారన్నది ఓకే... కానీ ఆయన చెబితే జగన్ దిగొచ్చాడంట అనేది నిజం కాదు అని వివరించారు. ఇటీవల విడుదల చేసిన ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డీసీ) జాబితాలో తన పేరు తొమ్మిదో స్థానంలో ఉండటంపై బాలకృష్ణ అసహనం వ్యక్తం చేశారు. “ఆ జాబితాను ఎవరు తయారు చేశారు?” అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ విషయంపై తాను సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌తో మాట్లాడినట్లు కూడా సభకు వెల్లడించారు.

## అందంగా ముస్తాబైన అట్లతద్ది బతుకమ్మ

**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25:** ఐదవ రోజు అందంగా ముస్తాబైన అట్లతద్ది నోము బతుకమ్మ. గురువారం స్థానిక కన్యాకా పరమేశ్వరి దేవాలయంలో మహిళలు పట్టు వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పేర్చి భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ, కోలాటాలు, దాండియా ఆటలు ఆడుతూ అలరించారు. చిన్నారులు చిందులు వేస్తూ సందడి చేశారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు పూలవనాన్ని తలపించాయి. అన్ని రకాల పూలతో బతుకమ్మలు దేవతా రూపంలో కొలువు తీరాయి. రోజుకొక రీతిలో దర్శనం ఇచ్చే బతుకమ్మ తెలంగాణ కొంగు బంగారం.ఐదవ రోజు బతుకమ్మను “అట్లతద్ది బతుకమ్మ” గా పిలుస్తారు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల పూల పండుగ. ఈ పండుగ తెలంగాణ వైభోగం. ప్రతి రోజూ ఓ విశిష్టత చాటుకునే పండుగ బతుకమ్మ పండుగ. ఆశ్వయుజ బహుళ తదియ నాడు పెళ్లి కాని యువతులు భక్తిశ్రద్ధలతో మంచి భర్త రావాలని కోరుకుంటూ చేసే వ్రతం అని చెబుతారు. గౌరీదేవి శివుని వివాహం చేసుకోవడానికి ఈ వ్రతాన్ని ఆచరించి సఫలీకృతం పొందినట్లు పురాణాలు చెబుతున్నాయి. స్త్రీలు సౌభాగ్యం కోసం ఆచరించే వ్రతం అనేది ప్రాశస్త్యం. ఈ పండుగ జరుపుకోవడం వలన స్త్రీలకు గర్భ కోశ సమస్యలు ఉండవు. ఋతుస్రావ్య సమస్యలు రావని, ఇందులో వైద్య విజ్ఞానం నిక్షిప్తమై ఉందని పెద్దలు చెబుతున్నారు. “ అట్లతద్ది ఆరట్లు ముద్దు పప్పు మూడట్లు” అంటూ ఆడవాళ్ళు వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఆ తర్వాత చెరువులో దీపాలు వదులుతారు. బతుకమ్మ నిమజ్జనం అనంతరం చెట్లకు ఊయలలు కట్టి పాటలు పాడుతూ ఊయలలు ఊగుతారు. ఇది అట్లతద్ది నోము బతుకమ్మ పండుగ విశేషం.



# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు : హైకోర్టు

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం**

**కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్**

**ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు**



**తొవ్వ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు. ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం-1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హోదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేర్కొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు

# తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్**



**తొవ్వ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండల కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌తో ఎమ్మెల్యేలు రాగమయి దయానంద్ , రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి రూ.75 లక్షలతో నిర్మించిన షాదీఖానా ప్రారంభోత్సవం మరియు రూ. 75 లక్షలతో అంబేద్కర్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఆషా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందిస్తోన్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి కు అభినందనలు. ఈ కాలేజీలో అడుగు పెట్టగానే నేను చదువుకున్న రోజులు గుర్తు కొచ్చాయి. పదో తరగతి పాసైన తర్వాత ఇంటర్ ఇదే కాలేజీలో చేరాను. ఇక్కడికి మూడున్నర కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం నుంచి రోజూ నడిచి వచ్చే వాడిని. మా నాన్నను సైకిల్ కొనివ్వమంటే రెండు నెలలు పట్టింది. మాది మధ్య తరగతి రైతు కుటుంబం. కాలేజీ నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత వ్యవసాయ పనులు చేస్తుండే వాడిని. ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టి ఈరోజు ఈ స్థాయికి ఎదిగాను. మంత్రిగా మీకు సేవ చేసే అవకాశం దక్కినందుకు అదృష్టవంతుడిని అన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థుల్లో చాలా మంది వ్యవసాయ నేపథ్యం నుంచి వచ్చిన వారే ఉన్నారు. తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు. వారి ఆశయం నెరవేరుతుంది. కష్ట పడే స్వభావం ఉంటే సాధ్యం కానిదేది ఉండదు. విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి ప్రాధాన్యత నిస్తోంది. విద్యార్థులు కోరినట్టుగా 15 రోజుల్లోపే ఇక్కడ హాస్టల్, డిజిటల్ స్కిల్స్ నేర్చుకోవడానికి ఏర్పాట్లు చేస్తాం. పర్మినెంట్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేసుకుందాం. ఈ కాలేజ్ స్టూడెంట్ గా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహించిన మన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నించింది. ఈ సందర్భంగా ఆడబిడ్డలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలియజేశారు.

# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క


**ఇందిరా మహిళా శక్తి బజార్ లో చిరు జల్లులు కురుస్తున్నా మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడిన మంత్రి**



**తొవ్వ ,డెస్క్ ,సెప్టెంబర్ 25:**
తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో మహిళలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, సంబరాల్లో భాగమైన మంత్రి సీతక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిరు జల్లులు కురుస్తున్నా ఉత్సాహం తో. ఒక్కేసి పువ్వేసి, చందమామ అంటూ మహిళలతో కలిసి ఆనందంగా బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క మహిళల్లో ఉత్సాహం నింపారు. మంత్రి సీతక్క ముందుగా సచివాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం వెంగళరావు నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో మహిళా సిబ్బందితో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఆ తర్వాత మాదాపూర్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో బతుకమ్మ ఆడి వారితో కలసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళా సంఘ సభ్యుల వ్యాపార అనుభవాలను తెలుసుకున్నారు. మహిళలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక. ఇది మన సంస్కృతి, సంప్రదాయాలకు మూలస్తంభం. మహిళలు ఒక్కటిగా కూడి బతుకమ్మ ఆడటం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు. మహిళా మణుల ఆర్థిక స్వలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ లో, ఇతర వ్యాపార రంగాల్లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సాధించిన విజయాలను అభినందించారు. ప్రతి ఏడాది 25 వేల కోట్లకు తగ్గకుండా బ్యాంకింగ్ లోన్లు ఇప్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఇందిరా మహిళా శక్తి వంటి వేదికల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని, సామాజిక గుర్తింపును కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క తో పాటు, మహిళా అభివృద్ధి సహకార కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ దివ్య దేవరాజన్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 150 రోజుల్లో డీఎస్సీ పూర్తి చేయడం ఓ చరిత్ర

**- మంత్రి నారా లోకేశ్**



అమరావతి: మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ సభలో ప్రసంగించారు. 150 రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి పూర్తి చేయడం ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. తమ కుటుంబానికి 3 తరాలు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాన్ని ప్రజలు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి వచ్చాక తనలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు మంత్రి లోకేశ్. గతంలో తనని ఎక్కడ పోటీ చేస్తావని చంద్రబాబు అడిగారని.. మంగళగిరి అని చెప్పి చివరకు ఓడిపోయా అని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఆయన చాలా అవమానపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజల్లో కసితీరా పనిచేసి తిరిగి అక్కడే గెలిచానని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాక తనకు ఏ శాఖ కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగితే.. విద్యాశాఖ కావాలని చెప్పినట్లు లోకేశ్ పేర్కొన్నారు. యూనియన్‌లు ఉంటాయి, ఇబ్బందులు ఉంటాయని అన్నారని.. అయినా అదే శాఖ కావాలని కోరినట్లు చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ వంటి దేశాలకు అధ్యాయనానికి పంపాలని ఈ సందర్భంగా లోకేశ్ సూచించారు.అప్పుడు వారి నుంచి మనం ఏం నేర్చుకోవచ్చనే కోరిక విద్యార్థులతో పాటు అందరికీ ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు. డీఎస్సీలో 15,941 మంది అభ్యర్థులు టీచర్లుగా ఎంపికైనట్లు తెలిపారు. టీచర్లుగా నియమితులైన వాళ్లల్లో 7,955 మంది మహిళలు, 7,986 మంది పురుషులు ఉన్నారని చెప్పుకొచ్చారు. పురుషులతో సమానంగా దాదాపు 50 శాతం మంది మహిళలు ఎంపిక కావడం ఈ మెగా డీఎస్సీ విశిష్టత అని లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేల గైర్హాజరుపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం


**- సమావేశం మొదలైనప్పుడు సభలో కేవలం 30 మంది సభ్యులే హాజరు**

**- గైర్హాజరైన ఎమ్మెల్యేలను ఫోన్లు చేసి పిలిపించిన చీఫ్ విప్**

**- వచ్చినవారిలోనూ కొందరు మధ్యలోనే వెళ్లిపోవడంతో సీఎం అసహనం**

**- సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కావాలని స్పీకర్ కూడా హెచ్చరిక**

**- కూటమి ఎమ్మెల్యేలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చంద్రబాబు ఆదేశం**



ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలకు సభ్యులు సరిగా హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు ఎమ్మెల్యేల గైర్హాజరు, వచ్చినా మధ్యలోనే వెళ్లిపోతున్న తీరుపై ఆయన తీవ్ర అసహనం ప్రదర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో సభ్యుల బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, శాసనసభ సమావేశం ప్రారంభమయ్యే సమయానికి సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దీనిని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, వెంటనే చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును పిలిచి సభ్యుల గైర్హాజరుపై ఆరా తీశారు. సభకు రాని ఎమ్మెల్యేలకు తక్షణమే ఫోన్లు చేసి పిలిపించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో విప్‌లు రంగంలోకి దిగి ఫోన్లు చేయడంతో, 17 మంది సభ్యులు హుటాహుటిన సభకు చేరుకున్నారు. అయితే, అలా వచ్చిన వారిలో కూడా కొందరు సభ్యులు కీలక చర్చలు జరుగుతుండగానే సభ నుంచి నిష్క్రమించడం ముఖ్యమంత్రి ఆగ్రహాన్ని మరింత పెంచింది. "ఈ విధంగా ఉంటే సమావేశాలు ఎలా జరుగుతాయి? ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో గెలిపించారు, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు" అని చంద్రబాబు సభ్యులను ఉద్దేశించి అన్నారు. ఇదే విషయంపై స్పీకర్ ఎ. అబ్దుల్‌ఖాదర్ కూడా స్పందించి, సభ్యులందరూ సమావేశాలు ముగిసే వరకు సభలో ఉండాలని, హాజరు విషయంలో రాజకీయ పార్టీలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యేలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఘటనపై విపక్షాలు కూడా స్పందిస్తూ, అధికార పక్ష సభ్యుల క్రమశిక్షణా రాహిత్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సీఎం కఠినంగా వ్యవహరిస్తారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## శ్రీవారి భక్తులకు అందుబాటులోకి కొత్త సౌకర్యాలు

**- ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా వేంకటాద్రి నిలయం ప్రారంభం**

**- భక్తుల కోసం అత్యాధునిక వసతి సముదాయం**

**- లడ్డూ నాణ్యతను పర్యవేక్షించేందుకు కొత్త యంత్రం**

**- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**- కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు నారా లోకేశ్, ఆనం, అనగాని**



తిరుమల శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి పలు కీలక అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన 'వేంకటాద్రి నిలయం' యాత్రికుల వసతి సముదాయాన్ని (పీఏసీ-5) ఉపరాష్ట్రపతి, సీఎం లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యతను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన విజన్ బేస్డ్ స్టోరింగ్ మెషిన్‌కు కూడా శ్రీకారం చుట్టారు. అంతకుముందు, ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రికి టీటీడీ అధికారులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసిన అనంతరం వారు భవనాన్ని కలియతిరిగి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్ పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం, తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బుధవారం రాత్రి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే.

## వివాహితపై పోలీసుల అఘాయిత్యం

**- ఘటనపై సీరియస్‌గా స్పందించిన డీఎస్పీ**

**అమరావతి** : ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా పలమనేరు పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వివాహితపై పోలీసులు అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై డీఎస్పీ సీరియస్‌గా స్పందించి.. కానిస్టేబుల్‌తో పాటు హోంగార్డుపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. తన భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని చెప్పి ఓ వివాహిత పలమనేరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో హోంగార్డు ఆమె ఫోన్ నంబర్ తీసుకొని మానసికంగా వేధించినట్లు బాధితురాలు వాపోయింది. హోంగార్డు వేధింపులు తట్టుకోలేక బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో పనిచేసే కానిస్టేబుల్‌ను సాయం అడగ్గా, అతను తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని వివాహిత తెలిపింది. హోంగార్డు, కానిస్టేబుల్ వేధింపులు భరించలేక.. పోలీసు ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసింది. హోంగార్డుతో పాటు కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేశామని డీఎస్పీ దేగల ప్రభాకర్ తెలిపారు.

# సినిమా

## పవన్ కళ్యాణ్ 'ఓజీ' థియేటర్లలో గ్రాండ్ రిలీజ్..



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన 'ఓజీ' చిత్రం భారీ అంచనాల నడుమ నేడు థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన అందుకుంటోంది. ప్రీమియర్ షోలు, మార్నింగ్ షోల దగ్గర నుంచే థియేటర్లలో హంగామా స్టార్ట్ అయింది. అంచనాలకు తగ్గట్టే సినిమా పవర్‌ఫుల్ స్టోరీ, స్టైలిష్ స్క్రీన్ ప్లే, బలమైన బీజీఎం, పవన్ స్టైల్ హై మూమెంట్స్‌తో అభిమానులకి ఫుల్ ఫీల్ అందిస్తుంది. డైరెక్టర్ సుజీత్, పవన్ కళ్యాణ్ మాస్ అప్పీల్‌ను కరెక్ట్‌గా క్యాప్చర్ చేస్తూ, ఫ్యాన్స్‌కు ఊహించని కిక్ ఇచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పవన్ ఈజ్ బ్యాక్' అంటూ అభిమానులు సంబరాల్లో మునిగిపోతున్నారు. సినిమా విడుదల సందర్భంగా దర్శకుడు సుజీత్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో భావోద్వేగంతో కూడిన మెసేజ్ పోస్ట్ చేశారు. "%ఙష్ట్రవఎ ఝశ్రీశ్రీ ఎఱఎ ా+% మీ ముందుకు వచ్చింది. ఎన్నో సంవత్సరాల ప్రయాణం చివరకు పూర్తైంది. ఉత్సాహంతో పాటు కొంత బాధ కూడా ఉంది. ఈ ప్రయాణంలో ప్రతి అడుగులో నాకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి నా ధన్యవాదాలు. నా డైరెక్షన్, టెక్నీషియన్ టీంకి 'ఐ లవ్ యూ'! ఇంకా ఎంత చెప్పినా తక్కువే. నన్ను నమ్మిన మా నిర్మాతలు దానయ్య గారు, కళ్యాణ్ దాసరి గారికి, సినిమాకి తన 100% ఇచ్చిన తమన్ అన్నకి థ్యాంక్స్. సినిమాటోగ్రాఫర్ నవీన్ నూలి బ్రో %-% నీ మ్యాజిక్ తెరపై ఆడియన్స్ చూసే క్షణాన్ని నేను కూడా ఎదురుచూస్తున్నాను. ఈరోజు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, మ్యాడ్‌నెస్ ఊహించలేనిది! ఇది కేవలం ఆరంభం మాత్రమే. అన్నీ బాగుంటే '%ా+%' ఇంకా పెద్దదిగా మారుతుంది. లవ్ యూ మై పవర్ స్టార్ "లిలి అంటూ భావోద్వేగంతో స్పందించారు. ఓజీ విడుదలతో థియేటర్ల వద్ద ఫ్యాన్స్ ఫెస్టివల్ లా మారింది. బ్యానర్లు, ఫ్లెక్సీలు, డాన్సులు, ఫైర్ వర్క్స్‌తో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పండుగలా జరుపుకుంటున్నారు. సినిమా కథతో పాటు టేకింగ్, బీజీఎం, యాక్షన్ ఎలిమెంట్స్ కూడా మెప్పించడంతో మాస్-క్లాస్ ఆడియన్స్ రెండింటినీ ఆకట్టుకుంటోంది.



## అతని వల్లే డ్యాన్స్‌లో పర్‌ఫెక్షన్!

ఇరవైఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాల్లో భాగమైంది అగ్ర కథానాయిక తమన్నా. హీరోయిన్‌గా రాణిస్తూనే మరోవైపు ప్రత్యేక గీతాల ద్వారా యూత్‌లో క్రేజ్ దక్కించుకుంది. ఇటీవలకాలంలో 'స్త్రీ-2' చిత్రంలో 'ఆజ్ కీ రాత్..' పాట బాగా పాపులర్ అయింది. తమన్నా నటించిన 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' అనే వెబ్‌సిరీస్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డ్యాన్స్‌లో తన ప్రతిభకు కారణం అల్లు అర్జున్ అని వెల్లడించింది. "బద్రీనాథ్' టైంలో డ్యాన్స్ విషయంలో బన్నీ బాగా ఎంకరేజ్ చేశారు. మంచి పర్‌ఫెక్షన్‌తో డ్యాన్స్ ఎలా చేయాలో అతని నుంచి నేర్చుకున్నా. ఆ సినిమా తర్వాత నాకు డ్యాన్స్ పరంగా చాలా ఆఫర్లొచ్చాయి. స్పెషల్ సాంగ్స్‌తో కూడా పాపులర్ అయ్యాను' అని చెప్పింది తమన్నా. ఈ ఏడాది 'ఓదెల-2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది తమన్నా. ప్రస్తుతం ఈ భామ హిందీలో నాలుగు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# క్రీడా న్యూస్


## షట్లర్ల ఇంటిబాట

### కొరియా ఓపెన్

**సువాన్:** కొరియా మాస్టర్స్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో తొలిరోజే భారత షట్లర్లు ఇంటిబాట పట్టారు. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి, ఆయుష్ శెట్టి మొదటి రౌండ్‌కే నిష్క్రమించారు. మహిళల సింగిల్స్‌లో అనుపమ ఉపాధ్యాయ, మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్-లక్షిత అపజయం పాలయ్యారు. ఇండోనేషియా షట్లర్ చికో ఆరా ద్వి వర్దొయెతో జరిగిన మ్యాచ్‌లో మొదటి గేమ్ 16-8తో ఉండగా ప్రణయ్ గాయంతో రిటైర్డ్‌గా వెనుదిరిగాడు. ఆయుష్.. 18-21, 18-21తో చైనీస్ తైపీకి చెందిన సు లి యాంగ్ చేతిలో ఓడాడు. మరో పోరులో కిరణ్ జార్జి.. 14-21, 22-20, 14-21తో మాజీ వరల్డ్ చాంపియన్ లొ కీన్ యూ (సింగపూర్) చేతిలో పోరాడి ఓడాడు. ఉమెన్స్ సింగిల్స్‌లో అనుపమ.. 16-21, 15-21తో నాలుగో సీడ్, ప్రపంచ 8వ ర్యాంకర్ అయిన పుత్రి వర్దాని (ఇండోనేషియా) జోరు ముందు తలవంచింది.

## యూఎస్ఏ క్రికెట్‌కు షాక్

### సభ్యత్వం రద్దు చేసిన ఐసీసీ




**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) క్రికెట్ బోర్డుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) షాకిచ్చింది. ఐసీసీ నిబంధనలను అమలుచేయడంలో విఫలమవుతుందని ఆరోపిస్తూ యూఎస్ క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.

## ఫైనల్లో భారత్.. బంగ్లాపై ఘన విజయం

### - రాణించిన అభిషేక్, కుల్దీప్ - సైఫ్ ఒంటరిపోరు వృథా



దుబాయ్: ఆసియా కప్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. టోర్నీలో అపజయమెరుగని టీమ్‌ఇండియా ..మరో మ్యాచ్ మిగిలుండగానే ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. బుధవారం జరిగిన సూపర్-4 పోరులో భారత్ 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టీమ్‌ఇండియా 20 ఓవర్లలో 168/6 స్కోరు చేసింది. అభిషేక్‌శర్మ(37 బంతుల్లో 75, 6ఫోర్లు, 5సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, హార్దిక్ పాండ్యా(38) ఆఖర్లో చెలరేగాడు. రిషాద్(2/27)రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనలో బంగ్లా 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్(51 బంతుల్లో 69, 3ఫోర్లు, 5సిక్స్‌లు) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. కుల్దీప్‌యాదవ్ (3/18), బుమ్రా (2/18), వరుణ్ (2/29) జట్టు విజయంలో కీలకమయ్యారు.

**అభిషేక్ ధమాకా:**

టోర్నీలో సూపర్‌ఫామ్ మీదున్న అభిషేక్‌శర్మ మరోమారు అదరగొట్టాడు. ఆరు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న అభిషేక్..మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. మరో మూడు బంతుల తేడాతో కీపర్ జేకర్ అలీ క్యాచ్ విడిచిపెట్టడంతో అభిషేక్‌కు రెండో సారి లైఫ్ వచ్చింది. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ మంచి పరిణతి కనబరిచాడు. నసుమ్ నాలుగో ఓవర్‌లో వరుస బంతుల్లో గిల్ ఫోర్, సిక్స్‌తో విరుచుకుపడగా, తానేం తక్కువ కాదన్నట్లు అభిషేక్ బ్యాటు ఝులిపిస్తూ సిక్స్ కొట్టడంతో 21 పరుగులు వచ్చాయి. మరుసటి ఓవర్‌లో ముస్తాఫిజుర్‌కు సిక్స్‌తో స్వాగతం పలికిన అభిషేక్ మరో సిక్స్‌తో ఆకట్టుకున్నాడు. తన దూకుడును మరో స్థాయికి తీసుకెళుతూ ఈ యువ బ్యాటర్ నాలుగు ఫోర్లతో 17 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్‌ఇండియా వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన రిషాద్ హుస్సేన్ బౌలింగ్‌లో తొలి బంతిని ఫోర్‌గా బాదిన గిల్ మూడో బంతికి ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ప్రమోషన్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్ దూబే(2) తీవ్ర నిరాశపరిచాడు. స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుంటాడనుకున్న దూబే..రిషాద్ బౌలింగ్‌లో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అభిషేక్ 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్..అభిషేక్‌కు జతకలిశాడు. వీరిద్దరు ఇన్నింగ్స్ చక్కదిద్దుతారు అనుకున్న తరుణంలో ముస్తాఫిజుర్ 12వ ఓవర్‌లో అభిషేక్..రిషాద్ సూపర్ ఫీల్డింగ్‌తో రనౌట్ అయ్యాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి సూర్య కూడా ఔట్ కావడంతో టీమ్‌ఇండియా 114కు నాలుగు వికెట్లు కోల్పోయింది. తిలక్‌వర్మ(5) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. శాంసన్ కంటే ముందు వచ్చిన అక్షర్‌పటేల్(10 నాటౌట్) జిడ్డుగా ఆడగా, ఉన్నంతసేపు హార్దిక్‌పాండ్యా ట్రేడ్‌మార్క్ షాట్లు ఆడటంతో టీమ్‌ఇండియాకు పోరాడే స్కోరు దక్కింది. తొలి 10 ఓవర్లలో 96 పరుగులు చేసిన టీమ్‌ఇండియా..బంగ్లా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చివరి 10 ఓవర్లలో 72 పరుగులకే పరిమితమైంది.

**సైఫ్ ఒంటరిపోరాటం:**

నిర్దేశిత లక్ష్యఛేదనలో బంగ్లాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన తంజిద్ హసన్ (1)..దూబేకు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పర్వేజ్‌తో కలిసి సైఫ్ హసన్..భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. వరుణ్ 5వ ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 పరుగులతో జోరు ప్రదర్శించాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన కుల్దీప్..పర్వేజ్‌ను ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 42 పరుగుల పార్టనర్‌షిప్‌నకు బ్రేక్ పడింది. హృదయ్(7) ఊరించే బంతితో అక్షర్ పటేల్ బోల్తా కొట్టించగా, షమీమ్ హుస్సేన్(0)ను వరుణ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సైఫ్ దూకుడు తగ్గించలేదు. ఈ క్రమంలో పలుమార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న సైఫ్ 36 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్యకుమార్ సూపర్‌త్రోతో అలీ(4) రనౌట్ కాగా, బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. సైఫ్‌ను బుమ్రా పెవిలియన్ పంపగా, తిలక్ బౌలింగ్‌లో ముస్తాఫిజుర్(6) ఆఖరి వికెట్‌గా ఔటయ్యాడు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# గొర్రెల,మేకల దొంగలను వెంటనే గుర్తించాలని డీసీపీ కి వినతి

**యాదాద్రి జిల్లా:భువనగిరి: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 25**



యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెల మేకల దొంగలను వెంటనే గుర్తించి చట్ట పరిధిలో కఠినంగా శిక్షించి వృత్తిదారులకు నష్ట పరిహారం ఇప్పించాలని భువనగిరి జోన్ డిసిపి ఆకాంక్ష్ యాదవ్ కు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మద్దెపురం రాజు,దయ్యాల నర్సింహ్మా మాట్లాడుతూ ఇటీవలి కాలంలో భువనగిరి మండలం రాయిగిరి,బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నీలంబావి,రాయరావుపేట ప్రాంతంలో సుమారు 47 గొర్రెలు,1పొట్టేలు,3 మేకలు దోపిడీకి గురయ్యాయని ఇట్టి విషయాన్ని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు దాటినా ఎటువంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాయరావుపేటలో మేకలను ఎత్తుకెళ్ళిన నాలుగు చక్రాల వాహనం వీడియో పుటేజీని బాధితులు పోలీసులకు చూపెట్టినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నగరం పరిసర ప్రాంతాలలో జీవాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి వీటిని అరికట్టేందుకు రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లంల సత్యనారాయణ,గంగదేవి జంగయ్య,ఉడుత నర్సింహ్మా, ఎర్రబోయిన మహేష్, చిన్నాల పెద్ద మల్లేష్,రాసాల మహేష్ పాల్గొన్నారు.

# ఢిల్లీ బృందం పలు గ్రామాల పర్యటన..

## ఏపిఎం తిలక్ కుమార్.....

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, తొవ్వ న్యూస్:**



ఎన్నారై లెం టీం ఢిల్లీ నుండి ఉప్పరపల్లి మరియుకోనపురం గ్రామాలలో సందర్శనచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాంగి మరియు తాసి రెండు గ్రామాలలో సందర్శనచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు గ్రామసంఘాలప్రతినిధులుకొనపురం ఉప్పరపల్లి గ్రామాలలో పెద్దఎత్తునఢిల్లీటీంతోబతుకమ్మఆటపాటలతోవారినిచేకూర్చడం జరిగింది. కిషోర్ బాలిక సంఘాలు వారిముఖ్యఉద్దేశం పిల్లలలో సృజనాత్మక శక్తిని బయటికి తీసుకురావడానికి. వారివిద్యవికాసంపెంపొందించడానికి.. బాల్యవివాహాలను అరికట్టే విషయంలో అలాగే హ్యూమన్ ట్రాఫిక్ ని అరికట్టే విషయంలో వారికి ఈ స్నేహ సంఘాలుఎంతోదోహదపడుతున్నాయని ఢిల్లీ బృందానికి తెలియజేసినారు.. అలాగే కోనాపురం గ్రామ పంచాయతీ ఆవరణంలోమైనసంఘప్రతినిధులతో మరియు విద్యార్థిని విద్యార్థులతోవారి తల్లిలతో బరువు తక్కువ ఉన్నటువంటి పిల్లల విషయమై పోషకాహారం లోపంఉన్నటువంటివిషయంపై వారి శ్రేయస్సుకోసమైఎన్నోటీం మహిళా సంఘ ప్రతినిధులతో చర్చించి వారి వికాసాభివృద్ధికి దోహదపడాలనిమానవఅభివృద్ధిని పెంపొందించుకోవాలని వారుతెలియపరిచినారు. అలాగే ఉప్పరపల్లి గ్రామం కోనపుర గ్రామాలలో ఢిల్లీటీంపెద్దఎత్తున మీటింగ్. జరిగించివారికిసలహాలుసూచనలుభవిష్యత్తుయొక్క అభివృద్ధి కార్యక్రమాలను మైలే సంఘాల ప్రతినిధులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఏపిఎంతిలక్. కుమార్, మండలసీసీలుబాబు,కట్టయ్య మాణిక్యం సీసీలు సుజాత, మంజుల ఉప్పరపల్లి గ్రామ వివో ఏలు శ్యామ్, శరత్ బాబు, మంజుల కోనాపురం వివో ఏలు రమేష్, హైమ గ్రామ సంఘాల వివో అధికార ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సీఆర్పీలు, మండల ఈపిఓ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో బిడ్డ దారుణం.. ఇప్పుడే నూరేళ్లు నిండాయా..

**బాలుడుని వెంటాడిన మృత్యువు...........అనుమానస్పదంగా మృతి..**

ఒకే ఇంట్లో ఏడాదిలో ఇద్దరు బాలుల మృతి.........నారాయణపురం లో మిస్టరీ మర్డర్లు..

**బాలుడి హత్య కేసును చేదిస్తున్న పోలీసులు**



**తొవ్వ,కేసముద్రం, సెప్టెంబర్ 25**: అయ్యో బిడ్డ ఎంత దారుణం... ఇప్పుడే నూరేళ్లు నిండాయా అంటూ నారాయణపురం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆరేళ్ల బాలుడు పై ఊరేసి హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పందుల మనీష్ కుమార్ (6) అనుమాదస్పదంగా బుధవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన క ద; న ం



ప్రకారం ఆరేళ్ల పసి బాలుడు ఏం పాపం చేశాడో తెలవదు అతని చంపేందుకు కుట్రలు పన్నారు. పందుల ఉపేందర్ – శిరీష దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారి రెండవ సంతానమైన మనీష్ కుమార్ ను గత జులై నెల చివరలో ఎవరో బాలుడని హత్య చేసేందుకు కత్తితో దాడి చేయగా అది బెడిసి కొట్టింది. మొదటిసారి బాలుడు మృత్యు గండం నుండి బయటపడ్డాడు. బుధవారం సాయంత్రం తన తల్లి శిరీష నా కుమారుడు భోజనం చేశాడని అనంతరం పడుకున్నాడని చెప్పి బతుకమ్మ పండుగ జరుగుతున్న తరుణంలో అదే కాలనీలో బతుకమ్మ ఆడుతూ ఉంది. రోజు బాలుడు ఆడుకుంటాడు ఇప్పటివరకు లేవలేదని గుర్తించిన బాలుడి నానమ్మ మంగమ్మ బాలుడిని చూసేసరికి మృతి చెందినట్లు గుర్తించింది. అనంతరం గ్రామంలోని ఓ ఆర్.ఎం.పి డాక్టర్ వద్దకి తీసుకెళ్లగా బాలుడు మృతి చెందినట్లు తెలిపాడానీ అనంతరం బాలుడని తన ఇంటికి తీసుకెళ్లారు. సుమారు ఒక గంట వ్యవధి తర్వాత బాలుడి మెడపై ఉరివేసినట్లు తన తండ్రి పందులు ఉపేందర్ గుర్తించి అదే కాలనీకి చెందిన మరో వ్యక్తికి తెలియజేయడంతో విషయాన్ని స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ కు సమాచారాన్ని అందించారు. వెంటనే కేసముద్రం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మర్డర్ మిస్టరీ పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏడాది కాలంలోపు ఒకే ఇంట్లో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఇలా వరుసగా జరగడం పట్ల తెలిసినవాళ్లే చేశారా.. ఇతర దుండగులు కావాలని పసి బాలుడు పై పసికన్నారా.. అంటూ స్థానిక ప్రజలు వాబోతున్నారు. గత తొమ్మిది నెలల క్రితం వారి చిన్న కుమారుడు నిహాల్ (4) రెండుసార్లు నీటి సంపులో పడి మృతి చెందాడు. హత్య చేసిన దుండగులను తక్షణమే పోలీసులు పట్టుకొని తగిన శిక్ష విధించాలని ప్రజలు కోరుతున్నారు

# కోనాపురం ఉప్పరపల్లి గ్రామంలో నేషనల్ రూరల్ లీవ్లీ హుడ్ మిషన్ సభ్యుల అవగాహన కార్యక్రమం......

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, తొవ్వ న్యూస్:**



చెన్నారావుపేట మండలంలోనికోనాపురం ఉప్పరపల్లి గ్రామంలో స్నేహ సంఘాల పనితీరు, ఊబకాయం (ఒబెసిటీ) అంశాలపై ఢిల్లీ నేషనల్ రూరల్ లీవ్లీ హుడ్ మిషన్ సభ్యుల పరిశోధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే స్నేహ సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత, సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ నేరాలపై ఏపిఎం తిలక్, చిరుధాన్యాలు, ఆహార పరిశుభ్రత, పోషక ఆహారాలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నారావుపేట ఏపిఎం తిలక్ కుమార్ మాట్లాడుతూ: స్నేహ సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని, తద్వారా కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని, నేటి ఆధునిక ప్రపంచంలో సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువై పోతున్నాయని కావున ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అలాగే బాలిక సంఘాల ప్రాముఖ్యతపై బాలికల తల్లిదండ్రులకు వివరించారు. బాలికల తల్లిదండ్రులు బాల్య వివాహాల చేయకూడదని 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే బాలికలకు వివాహం చేయాలని కోరారు. హ్యూమన్ ట్రాఫికింగ్ నివారణ, బాలికల విద్య ఆరోగ్య ఆర్థిక అభివృద్ధిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా మాట్లాడుతూ: మహిళలు ఇంట్లో ఆహార పరిశుభ్రత పాటించాలని, కూరగాయలను పరిశుభ్రంగా కడుక్కొని ఆహారం తయారు చేసుకోవాలని, ఇంట్లో పిల్లలను బయటి ఆహారాలకు దూరంగా ఉంచి ఇంట్లోనే పోషక విలువలు ఉండే ఆహారాలను అందించాలని కోరారు. పోషక ఆహార వార్షికోత్సవాల కార్యక్రమాన్ని కూడా నిర్వహించి పోషక విలువలు ఉండే ఆహారాలపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సీసీలు కట్టయ్య, మాణిక్యం, సిఏలు సుజాత, రమేష్, హైమ, స్నేహ సంఘాల సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు, బాలికలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మునిగలవీడులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 25



మండలంలోని మునిగల వీడు గ్రామం లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా దుర్గామాత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మహిళలు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారు ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు . కోలాటపాటలతో మహిళల ఆటపాటలు అందరినీ అలరించాయి.

# నాల్గవ రోజు దుర్గ మాత కాత్యాయని అలంకరణలో,

## దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది, బిబిరూపాలలో ఆరవది కాత్యాయనీ దేవి.

పురోహితులు శ్రీ పాద పూర్ణాచార్యులు,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 25,**




పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించిందని పురోహితులు శ్రీపాద పూర్ణాచార్యులు అన్నారు. గురువారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో దుర్గామాత నాలుగవ రోజు కాత్యాయని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూమహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని పురాణాలు చెప్పబడుతున్నాయి. అందువల్ల ఈ అవతారం "కాత్యాయనీ" అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది. పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది.

**ఆరాధనలో విశిష్టత:**

శారదా నవరాత్రుల్లో నాల్గవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారుఅడ్డంకుల తొలగింపును, వివాహయోగ ప్రాప్తిని,శారీరక–మానసిక ఆరోగ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం. ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి అని తెలిపారు. ఈ భక్తి కార్యక్రమంలో బండి నవనీత. నూకల పుష్పలత. మాధవ పెద్ది గీతాదేవి. చెర్వీరాల లావణ్య. నల్లు రజిని. అనుగోజు అన్నపూర్ణ. చరివిరాల కల్పన. బుడిగే సూరారంబ. శ్రీపాద సుజాత. తవణం ఉపేంద్ర. వేమిశెట్టి పద్మ. బాసాని సాలమ్మ. తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :సెప్టెంబర్ 25**



రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో దుర్గా దేవి అమ్మవారును బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ అమ్మవారు దీవెన వలన సుఖ వలనసంతోషాలతో ఉండాలని గ్రామం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కూడా పల్లపు దుర్గయ్య బిజెపి సీనియర్ నాయకులు పగడాల చంద్రయ్య, బిజెపి మండల కార్యదర్శి బాత్క నరేష్, తుమ్మల శేఖర్, బోదాసు వెంకటేశం, గర్దా శ్రీకాంత్, భవాని భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 73వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన బయ్యా నవీన్.

**బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 25.**



జాతీయస్థాయి 73వ సీనియర్ జాతీయ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు బయ్య నవీన్ ఎన్నికైనట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ పోటీలు తమిళనాడు రాష్ట్రంలో ఈనెల 25 నుంచి 29 వరకు జరగనున్నట్లు వారు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,గొల్లగూడెం గ్రామానికి చెందిన బయ్య నవీన్ చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి ఎక్కువ కనబరిచేవారు.బయ్యారం మండలం నుండి బాల్ బ్యాట్మెంటన్ జాతీయస్థాయి పోటీలలో ఎంపిక కావడం పట్ల బయ్యారం సీనియర్ క్రీడాకారులు పట్టాభి రామయ్య, వెంకటేశ్వర్లు, మధుసూదన్ ,ఇతర సీనియర్ క్రీడాకారులు అభినందించారు. ఇంకా మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు అందించాలని కొనియాడారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు వేజెళ్ల సురేష్,బొంతు శ్రీనివాస్ నవీన్ ని అభినదించారు.

## పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి,

### పత్తి పై సుఖాన్ని వెంటనే తగ్గించాలి,

### సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలి,

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 25,**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి పత్తిపై సుఖాన్ని వెంటనే తగ్గించాలని సిపిఐఎం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తిపై 11 శాతం సుఖాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. క్వింటాలకు పత్తి పదివేల 75 రూపాయలు కొనుగోలు చేయాలని పండించిన పట్టుకు సరైన ధర లభించడంతో రైతు అప్పుల పాలు కాకుండా ఉంటారని అన్నారు. రైతు మొహంలో ఆనందం కలుగుతుందని, వారి కుటుంబాలు సంతోషంగా ఉంటాయని రైతు ఆత్మహత్యలు తగ్గుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియాను రాష్ట్రాలకు పంపించే కోటను తక్కువ చేయాలని ఆలోచిస్తుందని రైతులు యూరియా వేస్తేనే పంటలు పండుతాయి అని అంటున్నారని ఆయన అన్నారు. పెంచిన ఎరువుల ధరలను తగ్గించి రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యాసంగి పంటలకు విత్తనాలను కాంప్లెక్స్ ఎరువులను యూరియాను రైతులకు అందుబాటులో ఇప్పటినుంచి ఉంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు మడేటి కోటయ్య. కొండ బత్తుల వెంకన్న. కట్ల కృష్ణయ్య. బత్తిని వీరభద్రం. పిట్టల ఉపేందర్. జగురామ్. బాలునాయక్ చలగోళ మల్లయ్య.. మాధవరావు అమడ చంద్రయ్య. రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ వేడుకలు



**తొవ్వ,గార్ల సెప్టెంబర్ 25బీ**

గార్ల మండల పరిధిలోని శేరిపురం గ్రామ పంచాయతీ అంగన్వాడీ టీచర్స్ అందరూ కలిసి దుబ్బతండా అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గోపాలపురం సెక్టార్ సూపర్వైసర్ సంపూర్ణ పాల్గొని ఆట పాటలతో అలరించారు. అంగన్వాడీ కేంద్రంలోని లబ్దిదారుల తో పాటు కిషోర బాలికలు, స్థానిక గ్రామస్తులతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ నాగమణి, స్వరూప, సీత, మీనాబాయ్ పాల్గొన్నారు

## ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయలలో ఘనంగా సద్దుల బతుకమ్మ.

**బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 25.**



తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం దసరా ఉత్సవాల సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెవిన్యూ,పంచాయతీ రాజ్ యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.మహిళా సిబ్బంది తాము రూపొందించిన బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆట,పాటలతో సందడి చేశారు.అనంతరం మహిళలతో కలిసి ఇంచార్జ్ ఎంపిడిఓ దైవదినం,తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ పాటలకు ఆడిపాడారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు.పూలనే పూజించి దేవతలుగా కొలుస్తున్న ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ,మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

### జే ఏ సీ నాయకులు గోడ పత్రాల ఆవిష్కరణ



తొవ్వ, గార్ల సెప్టెంబర్ 25:

లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని గార్ల మండల స్థానిక నెహ్రూ సెంటర్ లో జేఏసీ గార్ల మండల కన్వీనర్ గూగులోత్ సాయికుమార్, మండల నాయకులు కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న లంబాడ సోదరులు, సోదరీమణులు పార్టీలకు అతీతంగా ఈ సభకు రావాలని ప్రతి తండాల నుండి ప్రతి గ్రామాల నుండి లంబాడ బిడ్డలు అధిక సంఖ్యలో చలో మానుకోట లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి లంబాడ బిడ్డకు కోరడమైనది. ఎస్టి రిజర్వేషన్లు అడ్డదారిలో వచ్చామని మనము వలసవాదులు అని మనకు సమాజంలో హేళనగా కించపడుతూ మాట్లాడడమే కాకుండా మనపై సుప్రీంకోర్టులో కేసు కూడా వేశారని, వలసవాదుల మా లేక మూలవాసులమా అనేది తేల్చి చెప్పాల్సిందిగా ప్రతి లంబాడా బిడ్డకు మన యొక్క చరిత్రను చాటి చెప్పేలా ఈ సమాజాన్ని సమాధానం చెప్పేటట్టుగా ఈ లంబాడ మేధావులు, లంబాడా విద్యావంతులు, మన లంబాడా ప్రతి ఒక్క బిడ్డ సమాధానాన్ని చెప్పేటట్టుగా ఉండాలని, మన జాతికి హేళనగా చూస్తున్న ఈ సమాజానికి దీటైన సమాధానం ఇవ్వాలని, మన ఓట్లతో రాజ్యాధికారంలో వచ్చిన అధికార పార్టీ కూడా సమాధానం ఇవ్వాలని ప్రతి ఒక్కరికి కోరడమైనదని, కాబట్టి చలో మానుకోట ఈనెల 28వ తారీఖున రావాలని జేఏసీ పిలుపునిచ్చిందని సాయికుమార్ అన్నారు

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజనీర్,

తొవ్వ ,హనంకొండ ,సెప్టెంబర్ 23:

ఉమ్మడి జిల్లాలో మరో అవినీతి అధికారి ఏసీబీకి చిక్కారు హన్మకొండలో స్కూల్ భవనం బిల్లులు మంజూరు కోసం

18, వేల లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన అధికారి వివరాలను ఏసీబీ అధికారులు వెల్లడించారు , హనుమకొండ లో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో ఏసీబీ సోదాలు,చేయగా జనగామ డి.ఈ.ఓ ఆఫీసులో పనిచేస్తున్న రమేష్. హన్మకొండలో స్కూల్ భవనం బిల్లులు మంజూరు కోసం 18000 లంచం అడుగగా రూ. 8,000 తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు , గతంలో రూ,10,000 తీసుకున్నట్టు సమాచారం,



## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

### జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మిగౌడ్



**తొవ్వ,కేసముద్రం, సెప్టెంబర్ 25**:కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్..విగ్రహ దాతగా ముందుండి



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను, యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్,రాజు,హరీష్, రాజేష్,విజయ్, మధుకర్,సంతోష్, రాజేష్,నరేందర్,సురేష్, అనుదీప్,సురేష్, ప్రభాకర్,రమేష్,సాయి, హరీష్, బాలరాజు సత్యప్రసాద్, మహేష్,యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్,వల్లాల శ్రావణ్ గౌడ్,తీగల మనోజ్ గౌడ్,మెంచు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రయాణికులకు శుభవార్త.....

### ఆర్టీసీబస్సులోప్రయాణించండి బహుమతులు పొందండి..,...

నర్సంపేట, సెప్టెంబర్ 25, తొవ్వ న్యూస్:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బతకమ్మ, దసరాశు ఖాకాంక్షలుతెలియజేన్తా ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీడ్రా స్కీం నిర్వహిస్తోందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు ఆర్టీసీ సెమీడీలక్స్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణి కులు తమ టికెట్ పైన పేరు, ఫోన్ నెంబర్, చిరునామా రాసి నర్సంపేట బస్టాండ్ లో ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలన్నారు. అక్టోబర్ 8వ తేదిన ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించబడుతుందన్నారు. ముగ్గురు విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ. 15వేలు, మూడో బహుమతి రూ.10 వేలు నగదు రూపంలో అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ సూచించారు.





## కంఠమమహేశ్వర ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

గౌడ సంఘం అధ్యక్షులు పల్లె వెంకట్రాములు గౌడ్

**తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 25**



కంఠమహేశ్వర ఆలయ అభివృద్ధి కోసం సంఘం సభ్యుల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఎర్రబెల్లి గూడెం గౌడ సహకార సంఘం అధ్యక్షులు పల్లె వెంకట్రాములు గౌడ్ అన్నారు. గురువారం గ్రామంలోని కంఠమామహేశ్వరాలయంలో ప్రతి ఏటా నిర్వహించే తాళ్ల పంపకం (మిద్దెలు) కార్యక్రమంలో భాగంగా కులదేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసంఘం సభ్యుల సహకారంతో ఆలయ నిర్మాణం చేశామని, ఆలయ ప్రాంగణం సిసి నిర్మాణం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన సొంత నిధులు ఐదు లక్షలు మంజూరు చేశారని త్వరలోనే ఆలయ ప్రాంగణం సీసీ నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావుల సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసే విధంగా స్థానిక నేతల సహకారంతో కృషి చేస్తామన్నారు. గౌడలంతా ఐక్యంగా కలిసి ఉండడం కోసం ఆర్థిక పరిపుష్టి సాధించే విధంగా త్వరలోనే అందుకు సంబంధించిన ప్రణాళికలు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు బొమ్మెర ఎల్ల గౌడ్, బొమ్మెర అశోక్ గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు ముంజాల వెంకట రాములు, కార్యదర్శి గొల్లపల్లి సురేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు పెరుమాండ్ల సాయిలు గౌడ్, సంఘం సభ్యులు పల్లె యాకయ్య గౌడ్, పెరుమాండ్ల నరేష్ గౌడ్, గొల్లపల్లి సోమయ్య, మోటపోతుల ముత్తయ్య గౌడ్, రావుల సంపత్, మోటపోతుల రవి, ఉప్పలయ్య, పొదిలి చిన్న వెంకటయ్య, అశోక్, శ్రీ పాల్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## గ్రామ గ్రామాన ఆయిల్ పామ్ సాగు ప్రచార కార్యక్రమాలు

**వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చెయాలి.**

**ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం.**

**జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం.**

**నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కల్పిస్తున్నా జిల్లా హార్టీకల్చర్ అధికారి మరియన్న**



తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 24:

బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు,మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు - ఎకరానికి లక్షన్నర ఆదాయంగురువారం జిల్లా ఉద్యాన %డ% పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు, ఇనుగుర్తి, తొర్రూరు, పెద్దవంగర మండలాలలోని పలు గ్రామాలు సందర్శించి రైతులకు పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ సాగు చేయాలని మరియు మేలైన యాజమాన్య పద్ధతులను తెలిపారు. ప్రభుత్వం కల్పించే ఎకరానికి మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం మరియు అంతర పంటలకు యాభై వేలు రాయితీ పొంది ఆయిల్ పామ్ తోటలు నాటాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, దాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మానస, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు వెంకట్, నీరజ, రంజిత్, ఉద్యాన విస్తరణ అధికారి యాదయ్య, డ్రిప్ ఇరిగేషన్ కోఆర్డినేటింగ్ అధికారులు బి.అశోక్ ప్రసాద్ బాబు రైతులు సోలా నాయక్, ఎనబోతుల నర్సయ్య, సలుగు శ్రీను, మరాటి మల్లేశం, ఎల్. లక్ష్మణ్, రాము, బుగ్గయ్య, పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులను మోసం చేశారు. బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి

**తొవ్వ ఖమ్మం సెప్టెంబర్ 25**





రాహుల్ గాంధీ ఓట్ చోరీ జరిగిం దని దేశమంతా ప్రచారం చేస్తున్నారని, అసలైన ఓట్ చోరీ తెలంగాణలో జరిగిందని, దాని ఫలితం నిరుద్యో గులు అనుభవిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి విమర్శించారు. ఇవాళ ఖమ్మం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొన్న మానుకోటలో, నేడు ఖమ్మంలో నిరుద్యోగులు రోడ్డెక్కిన తీరు చూస్తుం టే త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగం పోవడం ఖాయ మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిరు ద్యోగులను ఓడించడానికి లాయర్లకు కోట్లు ఖర్చు చేస్తుందని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ప్రచార సామగ్రిని ఎలా వాడుకుని వదిలేశారో, అలాగే నిరుద్యోగులను వాడుకుని వదిలేశారని విమర్శించారు. గ్రూప్ 1 ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభు త్వం చేసిన ఉద్యోగాల చోరీ బహిర్గతం అయిందని, దాన్ని కప్పి పుచ్చుకోవడం కోసం నిరుద్యోగులను ఓడించడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ యూత్ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేయాలని, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు

## మీకు అండగా మేము ఉంటాం ...

**ప్రజా వైద్యానికి ఇబ్బందులు కలుగవద్దు**

**వైద్యులకు బాసటగా నిలిచినా జిల్లా కలెక్టర్,ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్**

తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 23:





మీకు అండగా మేము ఉంటాం ... ప్రజా వైద్యానికి ఇబ్బందులు కలుగవద్దు వైద్యులకు బాసటగా నిలిచినా జిల్లా కలెక్టర్,ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్ పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెంట్ డాక్టర్ జగదీశ్వర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, అన్ని విభాగాల వైద్యులతో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమన్వయ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్, సంఘటనలో తక్షణమే స్పందించి జిల్లా ఎస్పీ కలెక్టర్ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యధావిధిగా ఆసుపత్రిలో ఓపిపీ సేవల విధులలో వైద్యులు కొనసాగారు,సామాన్య ప్రజలకు ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలలో ఎలాంటి ఆటంకం లేకుండా జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం చర్యలువైద్యులకు రక్షణ కల్పించడం జరిగింది.భవిష్యత్తులో కూడా ఇలాంటి సంఘటనలు కాకుండా ముందస్తు గా చర్యలు తీసుకోవడం పై సమావేశం జరిగింది, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వారి యొక్క అభిప్రాయాలు జిల్లా కలెక్టర్ ఎస్పీలతో సుదీర్ఘంగా చర్చించుకోవడం జరిగింది, వైద్యులు చేసిన సూచనలను జిల్లా కలెక్టర్ అండ్ ఎస్పీలు సానుకూలంగా స్పందించి వివరాలను స్వీకరించారు,సమన్వయంతో పనిచేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు,ఈ సమన్వయ సమావేశంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అయోషా, రాజ్యలక్ష్మి, రాధిక, సుమారు 20 మంది వైద్యులు పాల్గొన్నారు.

## సాగునీటి కష్టాలను తొలగించండి

**పాలకుర్తి రైతుల పంటల రక్షణకు చర్యలు అవసరం..**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మర్యాదాపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



తొవ్వ ,పెద్దవంగరా ,సెప్టెంబర్ 23

సాగునీటి కష్టాలను తొలగించాలని పాలకుర్తి రైతుల పంటల రక్షణకు చర్యలు అవసరంఅని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మర్యాదా పూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు . గురువారం పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజకవర్గంలో వర్షపాతం ఉన్నప్పటికీ చెక్‌డ్యామ్‌లు నిండకపోవడం వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జనగామ జిల్లా, కొడకండ్ల మండలంలోని హట్యా తండాలోని కాకతీయ కెనాల్ వద్ద స్లూయిస్ గేట్ (%రా%) ఏర్పాటు చేసి నీటిని మళ్లించాలని విగాంప్తి చేశారు , బొమ్మకల్, కర్కాల, చికటాయపాలెం గ్రామాల్లో ఉన్న చెక్‌డ్యామ్‌లు నిండిపోతాయని, ఫలితంగా రైతుల పంటలు రక్షించబడతాయని ఎమ్మెల్యే వివరించారు. చెక్‌డ్యామ్‌లు నిండితే సాగునీరు లభించి, రైతుల ఆర్థిక పరిస్థితి దృఢపడుతుందని వారు అన్నారు..రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఈ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి హామీ ఇచ్చారు..

## వరంగల్ మాజీ మేయర్ ప్రకాష్ రావు అరెస్ట్

**చిట్ఫండ్ పేరుతో మోసం చేసినట్లు ఆరోపణలు**



తొవ్వ ,హనంకొండా సెప్టెంబర్ 23:

భవిత్రశ్రీ చిట్ ఫండ్ చీటింగ్ కేసులో వరంగల్ మాజీ మేయర్, బీఆర్ఎస్ నేత గుండా ప్రకాశ్రావును పోలీసులు అరెస్ట్ చేశా రు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత కోర్టులో హాజరు పరచనున్నారు. అయి తే, చిట్ ఫండ్ పేరుతో ప్రకాశ్రావు మోసం చేశారని బాధితు లు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. చీటీ ల పేరుతో చుకుని డబ్బులు ఎగ్గొట్టారని ఆరోపిం చారు. చీటీల సమయం అయిపోయినా కూడా డబ్బులు ఇవ్వకుండా ఏళ్ల తరబడి తిప్పుకుంటున్నారని ఆవే దన వ్య క్తం చేశారు. కాగా, ప్రకాష్ రావ్ ఈ కేసుతో పాటు మరి న్ని కేసులు ఉన్నట్లు పోలీసులు అంటున్నారు.